Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4
సంచిక 24

నెల్లూరు - 23-8-35 - శుక్రవారము

సం॥ చందా 4-0-0.

## వ్యాఖలు - విమర్శలు:

చెట్టు చెడు కాలానికి
కుక్కమూతిపిందెలు.

మద్రాసు నగరమంతా కాంగ్రెసు పేరుతో మార్మ్రోగుతూవుంటే, నగర ప్రతినిధులమని మురిసే కార్పోరేషన్ జస్టిసు సభ్యులు రాజేంద్రబాబుగారికి స్వాగతం ఇవ్వరాదని తిరుగగొట్టారు. సూర్యునిమీద అలిగి కన్నులుమూసుకుంటే, సూర్యుని ప్రకాశానికి లోటు కలుగుతుందా. అన్ని చోట్లా అదృశ్యమైనను మద్రాసు శాసనసభా, కార్పోరేషను లందు మిద్దపోయినను, కంపుమాత్రమింకను అవశిష్టమై యున్నందుకు వగవనేల!

* * *

దీనిభావమేమి తిరుమలేశ!

తిరుగా పత్రికా శాసనం విజృంభించడం ప్రారంభం అయింది. నియమాలు తప్పి పత్రికాధికారులు వ్రాయడంగద్దు. దొరతనంవారి నిత్యకృత్యాల్లో ఒకటి గనుక శాసనాన్ని చలామణిలో వుంచువారిని అనుకోడం నిజం గాదోషం. గానీ, ఇటీవలనే, ఇండియాబిల్లు శాసనంగావడం అన్ని రాష్ట్రాల్లో గబగబ పత్రికాధిపతులవద్ద నుండి ధరావత్తులు కోరడం- చిత్రాల్లోకి చిత్రం- నాటికి తొంబయి తొమ్మిది పత్రికలు ఒకే స్ట్రోక్కా విమర్శనా నేరంచేయడం, ఈ కాకతాళీయాన్ని ఏమందాం!

* * *

సయాంబియ్యం.

రైతాంగాన్ని కలవరపరచిన సయాంబియ్యము మీద బయలుదేరిన తీవ్రాందోళనా ఫలితంగా దొరతనంవారు పన్ను విధించారు. ఇప్పుడు ఆబియ్యం దిగుమతి పూర్ణానుస్వారమైంది. కారణాలు అడిగితే ప్రధానామాత్యుడు ఒక అర్థంచెప్పాడు. ఆర్థికసభ్యుడు మరోకవిధంగా అర్థంచేసుకొన్నాడు. రోగియేమైపోయినా కేసుమాత్రం చాలా యింటరెస్టింగుగానే వుంది. విదేశీధాన్యంమీద కూడా యిలాంటి చట్టాన్నే దొరతనంవారు ప్రయోగిస్తే బాగుంటుందంటారు రైతుజనులు. దాని విజయఫలితములను పండితులెట్టి అర్థము చేసుకొన్నా మీకు రైతులకవసరం.

* * *

పత్రికా రచయితలు

చింతామణిగారు పత్రికారచయితల బాధలగురించి పూసగ్రుచ్చినట్లు వ్రాచ్చినారు. పత్రికలు ప్రస్తుత భారతదేశ వాతావరణములో పడే అగచాట్లన్నీ వింటూవుంటే, గుండె నీరైపోతుంది. దొరతనమువారి కఠిన దృష్టిపాతము

**Good**
**- -Printing**

**Need not cost more than Bad**
**—often the latter costs more.**

**So** **Whey not go in for GOOD PRINTING the sort that breathes Energy, Excellence, Efficiency — — — —**

*— The Sort That's Done by:*

THE ZAMIN RYOT PRESS,
GANDHI CHOWK, NELLORE.

ఒకవంక ఖడ్గధారగా ఝుళిపిస్తూవుంటే, ప్రజాహృదయము ప్రబోధము లేనందున, వార్తావాహులకు నిరుత్సాహము కలుగ చేయడం గోరుచుట్టుపై రోకటిపోటే. రణరంగమున దేశమునకు ఆత్మార్పణము గావించు యుద్ధభటుని పవిత్ర ధర్మమును మించిన ధర్మము వార్తావహులదని అన్న అతిశయోక్తి గానేరదు. అర్థము, శరీరము, విజ్ఞానము, బాధ్యత సర్వస్వమును మహోత్కృష్ట దర్శముకొరకు వార్తావాహులు సమర్పించుకొంటున్న, భరతవర్షమున కష్టమునకు దగిన ఫలితము లేకపోయెగాక, నిరాదరణ నెదుర్కొనుట ఏటి కెదురీత గదా!

* * *

అదును-అవసరము.

కలకత్తా పోలీసు కమీషనరు ఎ. డి. గార్డన్ దొరగారు పోలీసు దళమును హెచ్చరించుచూ, వారు ప్రజలయెడ వహించవలసిన ధర్మముల గూర్చి, సూచనలు గావించెను. కొంతకాలముమండి ఒక బంగాళమునందేగాక, అఖిలభారతవర్షమునందును పల్లీయులయెడ నిరాదరణమును, తిరస్కార భావమును, పోలీసుదళములు గన్పరచుట సామాన్యమయినది. శాసనోల్లంఘన కాలమున వారి కొసగబడిన సర్వ స్వాతంత్ర్యములను సకల విధములను దుర్వినియోగపరచి, ప్రజల సానుభూతిని గోల్పోవుటయగాక, అధికారుల పెను విసుగు గల్పించి రనక తప్పదు. గార్డను దొరగారు, పోలీసులు తాము ప్రజలకు యజమానులు గామనియును, సేవకులనియును గమనించుట ముఖ్య విషయమని సూచించుచున్నారు. ప్రతి ఇన్స్పెక్టరును వానిపై అధికారియును తమ దళముల సత్ప్రవర్తనకు జవాబుదారీ వహించవలయుననని [illegible]ంచిరి. పోలీసు శాఖవారి హృదయ పరివర్తనము జరిగినచో ప్రజలకు వారియెడ సానుభూతి వెంటనే గలుగగలదు. గార్డను గారి సలహాలు మన రాజధానివారును అనుసరింతురని విశ్వసింపవలసి యున్నది.

* * *

వెనుకకు మరలుడు.

మహాత్ముని వాక్యము లమోఘములు. గాంధీగారు గ్రామపునర్నిర్మాణ శంఖము పూరించులోపలనే ఇండియా దొరతనమువారు ముందంజవేసి సాగినారు. రాష్ట్రాధికారులు గ్రామముల వంకకు మరలుడని హెచ్చరించుచున్నారు. విశ్వవిద్యాలయములందు పట్టభద్రుల కదే సందేశము ప్రసాదింపబడుచున్నది. సకల వైభవములకును పట్టుకొమ్మయును, సుఖ జీవనమునకు పునాదియగు థియసాఫికల్ సొసయిటీ అధ్యక్షులు అరండేలు గారును, గ్రామజీవనమునుగూర్చి హెచ్చరించిరి. యువకులు ఆలసించిన వెనుకబడగలరు. కనులు తెరచుట అవసరము. ముందంజవేయుట వానికే విజయము సులభసాధ్యము.

* * *

యుద్ధఘోష.

నానారాష్ట్ర సంఘ కృషి విఫలమగునట్లు సూచనలు స్పష్టము లగుచున్నవి. ఇటలీ తన కనుకూలముగు పరిష్కారము జరుగకున్న తన సభ్యత్వమును జాతి సమితినుండి వదలుకొనునని యనును వినవచ్చుచున్నది. మానవకోటిని యుద్ధభూతమునుండి కాపాడగల శక్తి [illegible] కావోలు. సర్వేశ్వరుడు మానవునకు విజ్ఞాన [illegible] మును కష్టఫలం పరలకు పొందించునో [illegible] వాడు గావోలు. వివిధ జాతులవారును గావించు ప్రశాంత ప్రయత్నములును, శాంతి సందేశము లదృశ్యములగుటయును సామ్రాజ్యకాంక్ష శ్వేతజాతులందు దినదిన ప్రవర్ధమాన మగుటయును, దైవ సంకల్పములగు క్వెట్టా భూకంపములకన్న, భయంకరాకృతులను వహించుచున్నది. పాపానల జ్వాలా జాలమునుండి శాంతితత్వము వెలువడగలదేమో.

* * *

శాంతి యుతముగ ఇటలీతో సమాధాన పరుచుటకు సర్వప్రయత్నములు జరుగుచుండినను, అబిసీనియాయందు యుద్ధ ప్రయత్నములు చురుకుగానే జరుగుచున్నవి. సైనికదళములు పెరిగి పోవుచున్నవి. ప్రతి అబిసీనియా పౌరుడును మాతృదేశ సంరక్షణకు తన రక్తమును ధారవోయుటకు సంసిద్ధుడగుచున్నాడు. అబిసీనియాలోని ఇతర ప్రభుత్వ పౌరులకు రాబోవు విపత్తుల గూర్చి హెచ్చరిక చేయబడినది. స్వాతంత్ర్యమునకు పోరాడు అబిసీనియా పౌరుని యెడ సానుభూతి ఎవరికుండదు?

* * *

ప్యారిస్ నగరమునందు విఫలమైన దేశత్రయ సమావేశములో అబిసీనియాభావిచరిత్ర విషయము గాకుండా, ఆఫ్రికాలో బ్రిటను దేశమో, ఇటలీ దేశమో, ప్రాముఖ్యస్థానము వహింపవలసిన విషయం చర్చింపబడి, విఫలమయినట్లు ధ్వనివచ్చుచున్నది. జాతి సమితియందు పరిష్కారము పూర్తి కేనని సర్వాంగీకృతముగ నున్నది. ఈ సందర్భములో అబిసీనియా సమస్య అఖిలదేశ సమస్య కావచ్చునని యూహించటంలో పొరపాటులేదు. బ్రిటిషు సామ్రాజ్యములోకూడా యుద్ధకలకలము జనించే అవకాశాలు కలుగకే తప్పదని అంతర్జాతీయ సమస్యాసంవిధానములో వినబడుతూవుంది.

* * *

నెల్లూరు కమీషనరు.

జమీందార్ల జస్టిసు పరిపాలనా రుచిజూపిస్తున్నాడు మహానుభావుడు హాబ్లిదొర. కమీషన్న నిర్ణయించుకోకుండా నోటీసు [illegible] చేశాడు నెల్లూరు మునిసిపాలిటీకి. యీ 28 రోజులుగా పరిపాలనస్తంభించిపోయింది. జీతాలు భత్యాలు లేక నౌకర్లు దిక్కులు అల్లాడుతున్నారు [illegible]. ఎక్కడు నాళ్లకు 7 మాసాల జీతాలు ముట్టకున్నా [illegible] చేర్చుకుంది [illegible]. వీరికాలాటే జరుమానాలేక! పెండ్లికొడుకు నిర్ణయంలేని పెండ్లిమాదిరిగా [illegible] దొరవారు ఉత్తర్వు. [illegible] నెల్లూరు [illegible] పత్రికల [illegible] కమీషనరు దర్శనానికి. [illegible] కయినా [illegible]!

## నెల్లూరుజిల్లా యానాదిసంఘము.

(10-2-35 స్థాపితము.)

నెల్లూరులో 10-2-35 తేదీన జరిగిన నెల్లూరు జిల్లా యానాదిసభలో ఈ సంఘము స్థాపింపబడినది. ఉద్దేశము యానాదుల హక్కులకొరకు పాటుబడుట.

### పంచాయతీసభ్యులు.

1. శ్రీయుతులు కె. వి. రాఘవాచార్యులు బి. ఏ. బి. ఎల్. (ప్రెసిడెంటు) 2. గందళ్ల పోలయ్య. 3 మండి విశ్వనాథం బి.ఏ. బి.ఎల్. 4 వెన్నెలకంటి రాఘవయ్య బి.ఎ. బి.ఎల్. 5. చౌక్కా వెంగలయ్య. 6 పటూరి శేషయ్య. 7. కత్తి చెల్లమ్మ 8. కత్తి రంగయ్య. 9. తూములూరు అనంతపద్మనాభయ్య 10. ఓరుగంటి వెంకటసుబ్బయ్య బి ఏ 11. మల్లాప్రు సుబ్బయ్య 12. అన్నదాత లక్ష్మీనారాయణయ్య బి.ఏ. బి.ఎల్. 13. సంటూరు వరిశెమ్మ. 14. తుపాకుల కొట్రాయులు. 15. వేమూరు లక్ష్మయ్య.

### యానాదుల జనసంఖ్య.

1921 సెన్ససు ప్రకారం అన్నిజిల్లాలలో కలిసి 1,85,000 ఇప్పుడు 2 లక్షలుండవచ్చు. నెల్లూరు జిల్లా 79 వేలు గుంటూరు 18,000, చిత్తూరు 11,000, కృష్ణా 9,000, విశాఖపట్నం 6,000, చెంగల్పట్టు 4500, గంజాం 3500 ఇతర చోట్ల 5500.

### సభ్యులు, సంఘములు; సభలు.

ఇంతవరకు జిల్లాలో చేరిన సభ్యులు సంఖ్య 1100. సంవత్సరచందా రు 0-8-0; 28 ఫిర్కా సంఘాలు, 1 తాలూకా సంఘము 1 జిల్లా సంఘము స్థాపింపబడినవి, జిల్లా యానాదుల సభ 10-2-35 తేదీన, రాష్ట్రీయ యానాదులసభ 21-3-35 తేదీన నెల్లూరులో జరిగినవి. మొదటి సభకు ప్రెసిడెంటు బారిష్టరు దేశభక్తులు టి. ప్రకాశంపంతులుగార్లు, ఆహ్వాన సంఘాధ్యక్షులు డి. స్వామిదాసుగారు బి. ఏ. మైయమ్ సి. ఏ. కార్యదర్శి. వచ్చిన జనము 3000, సభ రావుసాహేబు ఓ. విశ్వనాథరావు బి.ఏ బి.,ఎల్ గారు ప్రారంభించిరి. రాష్ట్రీయసభకు ప్రెసిడెంటు రిటైర్డు హైకోర్టు జడ్జీఅయిన దివాన్‌బహదూర్ వి. భాష్యం అయ్యంగారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు విశ్వనాథరావుగారు, ప్రారంభోపన్యాసకులు వి. వెంకటసుబ్బయ్యగారు (సర్వెంట్సు ఆఫ్ ఇండియాలో సొసైటీ) 4000 మంది 120 గ్రామాలనుండి వచ్చిరి. 130 రూ సభ్యత్వపు చందాలక్రింద వసూలైనది. ఇతర సభలు 30 జరిగినవి.

### సంఘాలవల్ల లాభాలు.

వెట్టిపనులు, పోలీసులకు, గ్రామాధికార్లకు పెద్దరైతులకు అనాదిగా చేస్తుండిన వెట్టిపోయింది. లక్ష్మీ సాహుకారుల వడ్డీబాధ తొలగింది. ఏవాయిదా తప్పిపోయినా కట్టిన వాయిదాలకంతా మళ్లీ కట్టవలసియుండేను. ఇట్టిబాకీలు రద్దుపడినవి. మేస్త్రీల మామూళ్లు గస్తులు పడకవంతులు, వరికోత, మూటలమోత, వనమోపులమోత, కట్టెపుల్లలు, కడికెలు, కోళ్లు, గుంజెళ్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయినది.

### ఇండ్ల స్థలాలు.

16 గ్రామాల యానాదులకు ఇండ్లస్థలాలు ఇప్పించవలెనని సర్కారుకు జిల్లా రెడ్‌క్రాస్ సంఘము వారు 25 గ్రామాలవారికి జిల్లా యానాది సంఘములవారు సిఫారసుచేసిరి. ఇసుకపల్లి, ఊటుకూరు, ఉలవపాళ్ల గ్రామాలలో యానాది పాలెములు క్రొత్తగా కట్టినారు.

### సి. టి. ఆక్టు

ఈ సంఘాలు పెట్టినవిమ్మట జిల్లా పోలీసు సూపరింటెండెంటు గారికి యానాదుల కష్టములు తెలుపగా వారు సుమారు 300 మందికి హాజరు పనుట రద్దుచేసినట్లు తెలియుచున్నది. కొంతమందికి చీటీలు పోయింది. సి. టి. ఆక్టు అసలే రద్దు చేయుటకు అది వీలుపడకుంటే అందులోని పడికవంతులు హెచ్చు నిస్తుకరిగా ఇబ్బందులను తొలగించుటకు ఢిల్లీసభలో ప్రయత్నము చేయుచున్నారు. రద్దుపోయినది.

### కేసులు.

బుచ్చిరెడ్డిపాలెంలో కొండ్ల వరదారెడ్డిగారు మరికొందరు నిమ్మళ్ల శేషయ్య అను యానాదిని అతని కొడుకును కొట్టినందుకు కొడవలూరులో బలరామయ్య ఇద్దరు వెట్టివారు పన్నూరు వెంకటేశు అను సంఘమేస్త్రీని కొట్టినందుకు మొదటివారిపై పోలీసు కంప్లెయింటు, రెండవవారిపై క్రిమినల్ కేసు జిల్లా యానాదుల సంఘము వారు చేసిన పిమ్మట వారు జరిగిన పనికి చింతించి ఇకపై అట్లు చేయుటలేదని వ్రాసియిచ్చినందున వారిపై కేసులు వదులుకొనబడినవి.

### భూములు.

కవ్వేరు దగ్గిర మరాటి ఈనె అనే ప్రదేశాన్ని మాగాణిభూమిని సర్కారువారు పేదలకు ఇచ్చుటకు తీర్మానించి 1935 జూన్ నెలలో చీట్లు వేయగా సుమారు 300 యానాదులకు తల ఒక ఎకరావంతున చీట్లు వచ్చినవి.

### పాఠశాలలు.

నెల్లూరు సంతపేటలోను, ట్రంకురోడ్డులోను యానాదులకు పెద్ద వయస్సువారికి రాత్రిబళ్లు 3 మాసముల జరిపినాము. ఇద్దరు యానాది బాలికలు చదువుచెప్పినారు. నెలకు 5/-రు జీతం. యానాదిఫిర్కా సంఘ ప్రెసిడెంట్లు, కార్యదర్శులు మెంబర్లకు ప్రపంచ సంగతులు, చదువుట వ్రాయుట, లెఖలు చరిత్ర వగైరా సంగతులు 20 మందికి భోజన బస వసతులు ఏర్పరచి చెప్పించినారు ఈబడి 25-4-35 తేది జరిగినది.

### యానాది హాస్టలు.

12 మంది (10 మంది బాలురు, 2 బాలికలు) యానాది విద్యార్థులకు నెల్లూరు రంగనాయకులపేటలో హాస్టలు ఏర్పాటు చేసినారు. వీరికి భోజనము జీతాలు, వగైరా ఖర్చులన్నియు జిల్లా యానాదిసంఘమే భరించుచున్నది. దీనికి వెలంపల్లి పెంచలయ్య మేనేజరుగా చాలశ్రద్ధతో పనిచేయుచున్నాడు.

### కమిటీమీటింగులు.

2 జరిగినవి.

### కూలీలు.

పిచ్చుముంతలతో గ్రామాలలో కూలీలు రయితులు కొలుస్తుంటారు. ఇది చట్టానికి విరుద్ధం నేరము ఇట్టి ముంతలు వాడకూడదు. ఈదురాచారాన్ని రద్దు చేయుడానికి సహాయపడుతానని జిల్లా పోలీసు సూపరింటుగారు ఈ సంఘానికి తెలిపియున్నారు.

వి. రాఘవయ్య, కార్యదర్శి.

---

అఖిల భారత కాంగ్రెసు కమిటీ మద్రాసులో అక్టోబరు 14, 15 తేదీల యందు జరుగవలెనని కాంగ్రెసభ్యులు నిర్ణయించిరి. కమిటీ సమావేశము పూర్తియైన తరువాత, 3 వారముల పర్యంతము కాంగ్రెసభ్యులు తమిళనాడులో సంచారము చేయుదురు.


# ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుచెట్టివీధి, మదరాసు

అభివృద్ధి

| | |
|---|---|
| చేరినవ్యాపారము | రు. 27,00,000 |
| పూర్తి చేసిన వ్యాపారము ... | ,, 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, 2,00,000 |
| గవర్న మెంటు హామీలపెట్టుబడి | ,, 95,000 |
| చెల్లించిన క్లయములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించియున్నారు.

ధారాళమైన కమిషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,

మేనేజింగు ఏజంటు.



## నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకృతము. ఒక సంవత్సరపు డిపాజిట్లే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కో ఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 28—6—35

కె. కృష్ణారావు, కార్యదర్శి.



పండిత డి. గోపాలాచార్యులువారి

# జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కుక్షి చెడి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేజిక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, నాశనశక్తి ఉల్లాసము గల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3-4-0.
చిన్న సీసా రు 1-12-0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 237, మద్రాసు.

# కవితా ప్రణయము.

(షేక్ దావూద్ సాహేబుగారు)

శాసమయ ప్రపంచమున నా కెప్పుడెల్లపుడంతి
[భావవి
హ్వాసమెంనర్చి మున్నె ప్రదో షాదుమెందల్
[హృదయాంతరావసా
వాసమెకేని పాయమలకమ్మను నిద్దురపోకనీయకే
మో! సొగసుల్ ఘటించి కళముం బొనరించుకొనం
[దలంపగా

౨

కేనొక బుద్ధిహీనత ఘనీభవమూర్తి ని, కావ్యతైకవి
జ్ఞాన విరాగమాఃవుఁడ నన్నిటులేటికి బాధపెట్టె
[దో
మానిని! పావనప్రకృతి మార్దవమైనన తీవయా
[త్రిగ
ప్తాకముఖాలుఁజేసితి విపాదము ద్రావితినంటి
[నా పెలో

3

ఆకల వాలచాంగియుఁ రసార్ద్రని పురస్కృత నవ్య
[గీతికా
భావపరంపరల్ వొదమ పల్కె మనోహర! నిన్నె
[నమ్మినా
తీవిరపాంథశాలను రచించితి నీహృదయమ్ము
[నందునా
యావనభాగ్య మిష్టిడెదు నయ్యదుమల్ గ్రహి
[యింపు మింపుగా

౪

అనవినిడీలుపోయి లలనా! పపలేని నమస్కరించి నీ
మనమును ప్రర్ధపుచ్చితిని మానుముమత్సహవాస
[కాంక్షని
గ్ధన జను వేడఁ బోయిన కృథాయగుఁగాని లభిం
[మసేమి దృ
ష్టిని మరలించి సౌఖ్యముఁ డింపఁ జేలోకని
[స్వరింపుమా

౫

బాలుసనీవు బాంధవమనక వ్యతిరేకత జాతిభేద
[సం
సైక నిబంధనల్ గడచి యిట్లు పచారొనరించి
[సౌఖ్యకాం
క్షాకృతిఁబాయనేల కులపొధముబాసియు
[ఆచ్చుబావిలో
దూకినమాడ్కి సంకత మథోగతికిక్ గుతియా
[దు కంగనా

౬

కులము గుణమ్ము రూపమును కోరనెగాని లతాంగి
[యస్యజా
తులనటుపై నిరక్షులతో ఘటియించునె మైత్రి
[దృష్టి వ
ల్లులఁబ్రసరించినాయెదఁదలో వృథచేసితె
[జీవితమ్ముఁగో
మలి! యిపుడైనవచ్చిన ప్రమాదములేదు వరింపు
[మెవ్వనేక

౭

కలకాలంబు సుఖానుభూతికియి పెక్కుల్ గట్టు
[కోబోలు నె
చ్చెలి! కానీ మసుఖప్రపంచమున రాశీభూతమౌ
[దుఃఖ వ
ల్లులపేఁ బట్టుకొనంబ నేమి, విధి కల్లోలంబు
[లిట్లయ్యె నం
చు, లవకేృనియు వెన్కచింతిలిన నైష్ఠుర్యాల
[శిష్టంబగుక

౮

తనకు తనంత నే ప్రురుషుఁడావరియించెకు పట్ల
[సత్య సం
ధుని గుణిని స్మహాపవాంని దూరమెటింగినవానిఁ
[గోరఁజె
ల్లును సఖియా! సుధాసనములో రుచు లానిన
[కొంతపాని యి
బ్బున సరె, దీఁతపంచుదిను మోటులకయ్యెవి
[గోచరంబుకే

(సశేషము)

# జెస్తపిల్ల

(రామ్)

౧

రెండిరంగుల గంధుచేపలు
తరుకు బెస్తుమాలాడుకుంటా
వాగులనకా వంకలనకా
నురుగు లెగరా పరుగులెత్తె
ఏటికడ్డం
పడవనడిపే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁగలిగిన బెస్తదాన్ని

౨

సుళ్లుతిరిగి త్రుళ్లిపడుచూ
సందరాలా మెంగిడీకోసం
సంబరాలా పట్టలేకా
సరసమాడా పరుగులెత్తే
ఏటికడ్డం
పడవనడిపే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁగలిగిన బెస్తదాన్ని

3

దరుల నూకే తరగలందున
రెయ్యపగలూ యొయ్యలూగే
చందురుణ్ణీ సూరియుణ్ణీ
నూసుకుంటా నవ్వుకుంటా
యేటిమీద
పడవనడిపే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁగలిగిన బెస్తదాన్ని

౪

తేలిపొయ్యే తెప్పమీదా
గాలికెల్లే చాపలెత్తి
ఏరుపలికే సుతిని గలిపి
యాలపదములు పాడుకుంటా
యేటిమీదా
పడవనడిపే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁగలిగిన బెస్తదాన్ని

౫

వచ్చెపొయ్యే వయసుకాండ్ల
మచ్చకైనా పడవమీదా
హెచ్చుతెగ్గుల గంగమీదా
కానిదబ్బులు గుంజుకోని
గంగకాడలి
గట్టుచేర్చే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁగలిగిన బెస్తదాన్ని

౬

నాన్నా పేరా దాశరాజా
నాదు పేరా మత్స్యగంధీ
ఏటికవతల గట్టుమీదా
అదిగో అల్లదె బెస్తపల్లె
ఏటిమీదా
పడవనడిపే చిన్నదాన్ని
ఓయిరాజా!
పరువుఁ లిగిన బెస్తదాన్ని


## విచిత్రతర జ్యోతిషము.

జాతకసంవత్స—తేదీ—"ప్రశ్న" యని వ్రాసి; పైకము ప్రాయుఁడు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు. 1. సంవత్సర ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 5, శ్రీ పేంధ అస్త్రలాజికల్బీరో. కొత్తగ్రహారం, కాశీ బుగ్గ పోస్టు. (గంజాం)



## మూలవ్యాధి.

బవాసిన్ సంఘర్ చిరకాలమునుండియున్న వ్యాధిగాని, క్రొత్తదిగాదు. ఎట్టిస్థితిలో యున్నను కొప్పి, జిల, మొలలు, మంటబాధలను మొదటి పూతలోనే నివారణచేయును. ఆపకేవను లేక 3 రోజులలో సంపూర్ణగుణము. గుణమివ్వనిచో సొమ్ము వాపసు ఇవ్వబడును. వెల రూ. 2.

## చెవుడు.

మా "బహిరోషక" తైలము చెవి బాధలకు అమోఘమయినది. చెవుడు చెవిలోనీరు, చీము కారుట, పోటు దురద, పుండ్లుమొదలగు వాటిని శీఘ్రముగ పోగొట్టును. వేలకొలది చెవిటివారు యీ ఔషధముచే గుణమొందిరి. గుణమివ్వని యెడల సొమ్ముతిరిగి యివ్వబడును. వెల రూ 2

శక్తిసుధా కార్యాలయం, ఘంబార్ వాడ 4-వీథి, బొంబాయి, నెం. 4.



## రతి మాత్రలు



స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకేవిధమ్?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప యోగీశ్వరునద్ద గ్రహించి ముసలితనము లోకములో లేకుండచేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రభిక్షపెట్టుటకు ప్రయత్నించి ఈమహాయోగ రాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెజేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గవ్వనకైపనికిరావు. చూచెదకేల కార్డువ్రాయుము.

డాక్టరు
ఎ. సాంబమూర్తి.
చికాకోలు.

60 మాత్రలు 5-0-0
కాంపిల్కు 80 మాత్రలు రు. 8-0-0.




## స్టౌ బీడి




ఒకసారి పీల్చి హొగాకుయందలి సువాసన గమనింపుడు.



## డాక్టర్ టి. యస్. రామ్‌గారి స్పెసిఫిక్స్
## స్త్రీలకు దివ్యౌషధములు.



ఈదిగువ నుదహరించిన డాక్టరు టి. యస్. రామ్‌గారి స్పెసిఫిక్స్ స్త్రీలపాలిటి వర ప్రసాదిని అని ప్రత్యేకముగా చెప్పనక్కరలేదు ఈ స్పెసిఫిక్స్ ఎందరో స్త్రీలు బహుఇష్టముతో నుప యోగించి స్వస్థతను బొందుటయేగాక, సంతానమునుగూడ గలిగి సౌఖ్యముగా యున్నారు. పుచ్చుకొనుటకు ఇంపితముగానివి, గుణములేని మొదలయినవాటిచే వృథా కాలయాపనచేసి వ్యాధిని వృద్ధిజెందింపకుడు.

బహిష్టము శూలనివారణి.

2. మర్మస్థానమునుండి విశేషముగా రక్తముపోవుచూ దానిచే గలుగు వ్యాధులకు దివ్యౌషధము.

3. ప్రసవ కాలామృతము:—దీనిని ప్రసవించుటకు వారం, 10 రోజులు ముందునుంచి నుపయోగించిన కష్టములేక సుఖప్రసవము గలుగును.

4. ప్రసవించిన తర్వాత నుపయోగించు ఔషధము:—దీనిని వాడిన మలినమును భ్రాంతిగా బోగొట్టి తల్లి బిడ్డను ఆరోగ్యముగానుంచును.

ఖరీదు:—పైనముదుపరచిన 1, 2, 3 ఔషధములు ఒక్కొక్కటిన్ని రు. 3 లు. 4-వ ఔషధము రు. 2 లు.

పోష్టుద్వారా తెప్పించుకొనువారికి 8 అణాలు ప్రత్యేకముగా చార్జీచేయబడును. ఔషధములతోగూడ వాటిని వాడు పద్ధతులు పత్యముల వివరములు పంపబడును.

డాక్టరు టి. యస్. రామ్ యల్. ఎచ్. యం. యస్.(హానరిబ్యాకరి)
అర్హ్యకుందారివీధి, నెల్లూరు.

## ఫ్రెంచ్సు యూనియన్.

### సర్కస్ బాయి.

ప్రకటనలోని శివరాం వగైరాల వైనాలు కృష్ణుడు శివరాం యొక్క. శివగిరిరావుగారి పాట మధ్యరంగంలో మామూలుగా ఉండిన కృష్ణుడు రాసువానుద్యాంగక్ చేశాడు. శేషం, ముఖంలో ఆంగాన్ని గొల్పశే! శరీరం బాగానే ఉంది. But......సర్కస్ మాత్రం మెంచు గాని పాపం ఈ ప్రొడ్యూసర్ ఎంత మూలం గాని కొన్ని విషయాలు కట్టిపెట్టింది. "శాకాహారి విశాల వాటిల" లోపం ఉన్నా, ఫిల్ముకు గౌరవాన్ని తెచ్చింది. ప్రథమంలో ధరించిన చీర అందంగా ఉండేది. ప్రామిసురుకు, సర్కస్, హార్మోని యమ్ పాస్తున్నారు, అద్భుతం! పాఠాలిచ్చే! విశ్వనాథదత్తుడు తరిచాసాయినా పాటల పవ్వి చదివేలో మొదటగాడు కొన్ని పాటలు తీసిన పోలిక ధంగానికి కారణం, శిల్పమయంగా అంత హాయ్యిగా ఉండవచ్చు మీ తారంగం, పోలికాన్ని గమనిస్తే మంచి సెల్క్షనే! ఇక ఆత్మకృతికి దృశ్యాలు సాక్ష్యం. ఇక ఈ యత్నం రంగస్థలంలోకి రానిస్తే, యుక్త వయస్కులకు అవివాహ బాలికల ఈ కోటరికం జ్ఞాపకం వచ్చి పెడ్లింపు మానుకొంటారని భయం ఈ నాడు నాకు తప్పదే! ఈ యత్న కవి, స్వతంత్రుడు. అయినా లోపల చెప్తాం సరించుకోవటానికి చేమంలో కొంత లోపం కనుపడ్డది. అది పొరపాటుగా ఆమెకే కాదు వారికే చెప్తాం. మరొకటి, గయ్యాళితనం కొంత పోలిక ధంగంగాని విధంగా సవరించు, కోవాలె, ఇంతే భర్తనిభార్య స్త్రీ స్వాతంత్ర్యం తీసుకొంటుందా, తాలూకాబోర్డు అధ్యక్షుని రంగం అవకాశం ఇది కవికి సంబంధించినమాట. ఈ స్వాతంత్ర్యకాలం స్త్రీల రంగం బాగా నేడుంది. తాలూకాబోర్డు అధ్యక్షుని దివాణంనాకు వచ్చితే అవకరికి పంటు మొత్తం వేసి ఫల్లుకూడికే10 పీ పాలఫలితం తేలింది. వెనక నాటకాలకంటె కొంత మెరుగే!

ఈలాటి లఘు విమర్శనలు మనవారిని ప్రోత్సాహించాలనే దృష్టితో వ్రాస్తున్నాం అన్యథా భావించరనే నాభావం.

విమర్శకుడు

## నాయుడుపేట పంచాయతీ బోర్డు

బోర్డు సభ్యులు డి. చెంచుసుబ్బయ్యగారు రాబోవు మీటింగుకు యీ క్రింది ప్రశ్నలు పంపియున్నారు.

1. ప్రెసిడెంటుగారి యింటికి పంటి ఇంటి పన్ను యెంత? (2) 1934—35 కు ప్రెసిడెంటు గారి ఇంటి పన్ను చెల్లించినారా, లేనిచో, ఎందువల్ల? (3) జరిగే సంవత్సరం ఇంటిపన్ను చెల్లించినారా? ఎప్పుడు? (4) కొందరు ఆసాములమీద రైతెన్యుశీజులకుగా మా ను సు బ సబ్ మేజిస్ట్రేటుగారి ఎదుట దావా పెట్టిన కేసులు తీర్మానమైనవా! ఏమని తీర్మానించినారు? (5) వాల్గవ ప్రశ్నలోని కేసులలో ప్రెసిడెంటుగారి మైనా పిటీషనులు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేసినారా! చేసియుండినచో, దానివలన బోర్డుకు వచ్చిన నష్టమునకు ప్రెసిడెంటుగారు బాధ్యులగారా?

—ఒక విలేఖరి.

## చిరుతపులి భయము

గుడ్లూరు:—

యీగ్రామమునకు తే 27—7—35 దీ రాత్రి ఒక శైలు పశువుల దొడ్డికురు చిరుతపులి ప్రవేశించి ఒక దూడ్నపోతును సంహరించెను. సమీపమునకే దానికి నివాసయోగ్యమగు అడవియుండుటచే దానియొక్క సంచారము మరల యుండని గ్రామస్తులందరును భయభ్రాంతులై యున్నారు. పోలీసువారును తగు జాగ్రత్తతో మెలగుచున్నారు.

—గ్రామనివాసి.

## భారత శాసనసభ.

భారత శాసనసభలో అనధికార కార్యక్రమము సెప్టెంబరు 24 తేదీ జరుగునని తెలియుచున్నది. 13 తేదీన క్రిమినల్‌లా అమెండుమెంటు ఆక్టు ప్రతిపాదింపబడి, అనవసరమైన స్థానాలను తీసివేసి, ప్రస్తుతమున్నట్లే యుంచుటకు నిశ్చయింపబడినట్లు తెలియుచున్నది.

### ఋణములకై ఖైదు తొలగించుటకు బిల్లు

ఋణములకై ఖైదు రద్దుచేయుటకును, ఋణములకై 10 ఎకరముల మాగాణిగాని, 20 యెకరముల మెట్టగాని జప్తుచేయకూడదని నిర్ణయించుటకును, సివిల్ ప్రొసీజరు కోడ్డును సవరించు సంకల్పముతో ఆచార్య రంగాగారు రాబోవు శాసనసభలో నొకబిల్లు ప్రతిపాదింప నోటీసిచ్చియున్నారు.

## "దినమణి" రు 4000 ధరావత్తు

### కెవ్ట్లా వ్యాసము.

మద్రాసులో వెలువడు అరవ దినపత్రిక "దినమణి"లో క్వెట్టా భూకంపమునుగూర్చి వ్రాయబడిన వ్యాసముకొరకు ప్రచురణకర్త రు 2000—0—0, ముద్రాపకుడు రు 2000—0—0 ధరావత్తు కట్టవలయునని దొరతనమువారు కోరిరి.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

E. P. 717 of 1934

O. S. No. 521 of 1931

రావి వెంకట్రామానాయుడు — వాది

ఎదిరిలు.


1. పణతులవవాలక్ష్మమ్మ
   పురపువెంకమ్మ
2. మండి చెలమారెడ్డి
3. ,, నాగిరెడ్డి
4. ,, సుబ్బారెడ్డి
5. ,, కేశవులురెడ్డి
6. ,, లింగారెడ్డి

} ప్రతివాదులు.

ఈ నెంబరువాది ప్రతివాదులమీద పొందియుండే ఆయకం డిక్రీబాకీకిగాను ప్రతివాదులు తాలూకు ఆయకంఆస్తిని యేలమునకు గావ కోరియున్నారు. కాబట్టి మీకు యేమయినా ఆక్షేపణ లున్నయెడల యీకోర్టువారి యెదుట 26—8—1935 తేదీన పగలు 10 ఘంటలకు హాజరయి మీకుగల ఆక్షేపణలను తెల్పుకోవలసినదిగా యిందుమూలమున తెలియచేయడమైనది.

నెల్లూరు, 19—8—35. } ఆమంచర్ల హనుమంతరావు వాది ప్లీడరు.


1935 ఫోర్డు V. 8. కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

పూర్తి వివరములకు నెల్లూరు ఏజెంట్లు,

ఎ. రాఘవయ్య అండ్ సన్స్,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 మిషన్‌రో, కలకత్తా.

అయ్యా,

నాస్వంత జీవిత భీమా పాలసీ నెం నెం 6349 యల్. బి పూర్తికాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము అతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపుటకు మిగుల సంతోషముగానున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000 లు చెక్కు నాకు చేరినది. నాపాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొనుచున్నానని తెల్పుటకు నాకు సంతసముగనున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

వివరములకు:—


సబ్ ఆఫీసు, బెసంటురోడ్డు, బెజవాడ. 1011 సుల్తానుబజారు, హైదరాబాదు.

యం. రామారావు, ఆర్గనైజరు, అత్తితోట అగ్రహారం, నెల్లూరు

టి. వి. రాఘవయ్య, సెక్రటరి.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములుచేరి) 334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.






నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు సకలమును సిద్ధముగనున్నవి. కేవిఅర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కెంపులుసులతో నగలు తయారు చేసి యివ్వబడును.





## హైకోర్టు తీర్పులు

### ప్రామిసరీ నోటుమీదదావా.

ఒకడు, తన తరఫున తన తమ్ముని గార్డియను గా ఒక ప్రామిసరీనోటు వ్రాసియిచ్చెను. ఆ నోటుమీద దావాలో అన్నదమ్ముల నిరువురిని పార్టీలుగాచేర్చి, తమ్ముని గార్డియనుగా అన్నగారినిచేర్చి వాది డిక్రీపొందెను. డిక్రీ అమలు జరుపునప్పుడు కోర్టువారు డిక్రీ మైనరు తమ్ముని బంధింపదనియు, దావాలో అన్న గారు తమ్ముని గార్డియనుగా వుండుటవల్ల మైనరు తరఫున చేయవలసిన వాదనలన్ని చేయలేదనియు, అందుచేత వాయిద్దా డిక్రీ అనియు అభిప్రాయపడి మైనరు ఆస్తిమీద డిక్రీ అమలు జరుపుటకు వీలులేదని చెప్పిరి. ఇలా తీర్పయిన హైకోర్టులో సెకండు అప్పీలుచేయగా, న్యాయమూర్తులయిన శంకర మీనను గారివద్ద విచారణకువచ్చి, మైనరు తరఫున గార్డియనుగా ప్రామిసరీనోటు వ్రాసియిచ్చిన అతను, దావాలో ఆమైనరుగరఫున గార్డియనుగా వుండకూడదని సివిలు ప్రొసీజరు కోడులో లేదనియు మరియు ఏతీర్పులలోను ఛేదింపబడియుండలేదనియు, అసలు డిక్రీ అములుజరుపు కోర్టు డిక్రీ సరి అయినదా కాదా విచారించుటకు హక్కులేదనియు తీర్పుచెప్పిరి. పై అభిప్రాయమును సమర్థించుటకు 52 మద్రాసు 275 మీద ఆధారపడిరి.

(సి. యల్. ఎస్. ఎ. 54 ఆఫ్ 32)

### (2) సాక్ష్యాలు-ఖర్చులు

దావాలో పార్టీకానిఅతను, ప్రతివాదులతరఫున సాక్ష్యము నిచ్చెను. ఇతను ఇచ్చిన సాక్ష్యము అబద్ధము, పనికిరాదని తీర్పు చెప్పుటలో ప్రతివాదులతోపాటు ఖర్చులను భరించవలయు నని తీర్పు చెప్పిరి. ఈ తీర్పుమీద హైకోర్టులో రివిజను దాఖలుచేయగా న్యాయమూర్తులయిన వరదాచార్యులగారివద్ద విచారణకు వచ్చి సివిలు ప్రొసీజరుకోడ్డు సెక్షను 35 ప్రకారము ఖర్చులను భరించవలసినదని చెప్పుటకు కోర్టుకు అధికారము కలదనియు, కాని దావాలో పార్టీలుగా ఉన్నవారిమీద ఖర్చులు భరించవలయునని చెప్పుటకు వీలున్నదిగాని, పార్టీలు కానివారిమీద (సాక్షులు మొదలయినవారిమీద ఖర్చులు భరించవలయునని చెప్పుటకు వీలులేదని తీర్పు చెప్పిరి.

(సి. ఆర్. పి. 1783 ఆఫ్ 33.)

### మైనరువాదాలు-కంపెన్సేషన్.

మైనరు వాదితరఫున గార్డియను ఒక ప్రామిసరీనోటు దావాలో జడ్జిమెంటునకు పూర్వము ఎరెస్టునకు పిటీషను దాఖలుచేసెను. ప్రతివాది ఎరస్టునకు అర్హుడవచ్చెను. ప్రతివాది డిక్రీబాకీకి హామీ యిచ్చి, సెక్షను 95 క్రింద తగు కారణములేనిదే ఎరస్టునకు పిటీషనుదాఖలు చేసినందులకు కంపెను సేషనుకుపెట్టెను. కంపెను సేషను ఎవ్వరు యివ్వవలయునా అనుసమస్య వచ్చెను. వాది మైనరు మైనరు తరఫున పిటీషను పెట్టినది మైనరుగార్డియను కారణములు సరిఅయినవాం కావా అని విచారించుట విధి గార్డియనుది అయియున్నది. పై సందర్భములలో, మైనరు వాదిమీదకూడ సెక్షను 95 క్రింద పిటీషను దాఖలు చేయవచ్చుననియు, గార్డియనువిధి సరిగా నెరవేర్చలేదని ఎంచిన యెడల గార్డియనుమీద కంపెనుసేషన్ యిచ్చుటకు కోర్టునకు అర్డరు 32 రూలు 14 క్రింద హక్కుకలదనియు తీర్పుచెప్పిరి.

(సి. ఆర్. సి. 1643 ఆఫ్ 1933,)

### సింధులో వారపత్రిక రు 1000-0-0 ధరావత్తు.

సింధురాష్ట్రమున ప్రచురమగు వార్తాపత్రిక క్వెట్టాభూకంపమును గూర్చి వ్యాసముప్రచురించినందుకు రు 1000-0- ధరావత్తుకోరబడెను.

---

### జోమ్యం.

ప్ర॥ యుద్ధంవస్తే ఇంగ్లండు ఏతట్టూ?
ఉ॥ ఈతట్టో, ఆతట్టో, మధ్యస్తమో.


## లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ సీల్డ కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు రేపే సహీవరిచే వ్రాసిన సీల్డకవరు సహా పంపుటకు రు 1-5-0. సం॥ ఫలితం నెలలవారీ రు 1-8-0.

శ్రీ సరస్వతీ జోతిషాలయం.

సోమాని సోమేశంకర్మ దేవాలయంవీధి,

కాకినాడ

## నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము




అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల నూన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు నొప్పుల బారదోలును, పొట్ల పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.

మదన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా వారి రాణి - ప్రమీల త్వరలో వచ్చుచున్నది.

తేది ఎదురుచూడుడు!! త్వరలో తప్పక ప్రదర్శింపబడును. తేది ఎదురుచూడుడు!!

## ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులొలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషన్ వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం



SATI-ANASUYA

## సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు!!

తుంగల చలపతిరావు
యస్. పి. లక్ష్మణస్వామి.
యం. గోపాలరావు.
యస్. కృష్ణమాచారి.
మిస్. డి. కోటిరత్నం
డి. లీలాకుమారి.
డి. వెంకుబాయి.
రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు. నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యాములు!

మృదుమధురమగు పాటలు! కోకిల గానమును ధిక్కరించు గానము! హాయిగొల్పుపాటలు! అమృతబిందువులవంటి మాటలు!

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu - ZaminRyot Press, Gandhi Chowk, Nellore.